అంతర్జాతీయమహిళా ఉద్యమచరిత్ర: వివిధ దేశాల మహిళల పరిస్థితి

మార్చి 8 న మహిళా దినోత్సవం జరపాలని విజ్ఞప్తి

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం 1945 లో పారిస్‌లో అంతర్జాతీయ మహిళా మహాసభ జరిగింది. ఈ సమావేశానికి 40 దేశాలనుండి 8 కోట్ల మంది స్త్రీలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశంలోనే "అంతర్జాతీయ మహిళా సమాఖ్య" ఏర్పడింది.

1953 జూన్‌లో ద్వితీయ మహాసభ డెన్మార్కు ముఖ్యపట్నంలో కోపెన్‌హేగన్‌లో జరిగింది. ఈమహాసభకు అయిదు ఖండాలనుండి 67 దేశాల ప్రతినిధులు 1990 మంది పాల్గొన్నారు.

ఫ్రాన్సుదేశ ప్రముఖశాస్త్రజ్ఞురాలు మదాం యుజినీ కాటన్ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడింది. 151 దేశాల నుండి ఉపాధ్యక్షురాండ్రు ఎన్నుకోబడ్డారు.

స్త్రీల ప్రాథమిక హక్కులు

డెన్మార్కులో జరిగిన మహాసభలో ఆమోదింపబడిన హక్కుల ప్రకటన తీర్మానం స్త్రీల పరిస్థితిని గురించి క్రింది విధంగా చెప్పింది.

"ఒకే రకమైన పనికి లక్షలాది స్త్రీలు పురుషులకంటే తక్కువ జీతాన్ని పొందుతున్నారు. చాల సందర్భాలలో పెండ్లిఅయిన స్త్రీలకు పనిచేసే హక్కులేకుండా పోతున్నది. లక్షలాది స్త్రీలకు ప్రసవకాలపు సెలవు అసెంబ్లేదు. గర్భిణీ స్త్రీలు తమ ఉద్యోగంనుండి తొలగించబడుతున్నారు. క్రెచేలు, శిశుపోషణాలయాలు లేకపోవడంచే శ్రమజేసే స్త్రీల స్థితి అధ్వాన్నంగా తయారయింది. నిరుద్యోగం ఎక్కువవుతున్న సందర్భాలలో ముందు తొలగించబడేవారు స్త్రీలే అవుతున్నారు. నిరుద్యోగులలో స్త్రీలే ఎక్కువగా వుంటున్నారు. ఈ విధంగా స్త్రీలకు పనిచేయడానికున్న హక్కు, సామాజిక జీవితంలో పాల్గొనుటకు అవకాశం తీసివేయబడినవి. చాల దేశాలలో స్త్రీలు ప్రభుత్వ ఉద్యోగాలకు నామినేట్ చేయబడుటకు గాని, ఎన్నుకోబడుటకుగాని హక్కులేదు. సామాన్య, సాంకేతిక విద్యలు నేర్చుకునేహక్కు పరిమితం చేయబడింది. పురుషులతో పాటు స్త్రీలకు చట్టాలు సమానంగా గుర్తించవు. ఈ పరిస్థితులన్నీ స్త్రీలు ఆయా దేశాల ఆర్థిక, సాంఘిక జీవితంలో పాల్గొనే అవకాశం లేకుండా చేస్తున్నాయి."

చాలదేశాలలో యుద్ధప్రయత్నాలు తీవ్రంగా చేస్తూ పౌరసత్వ హక్కులు హరిస్తూ ఉండడంచేత, వలస పాలనవలన స్త్రీల పరిస్థితి దుర్భరంగా తయారవుతోంది. అందుచేత స్త్రీల హక్కుల రక్షణకు, సమానత్వాన్ని సాధించేందుకు పూనుకోవడం అవసరమయింది. అంతర్జాతీయ సమాఖ్య ప్రపంచమంతటా స్త్రీలందరికి క్రింది హక్కులు గ్యారంటీ చెయ్యాలని కోరుతోంది.

— పనిచేసే హక్కు

— ఇష్టమొచ్చిన వ్యాపారము, ఉద్యోగము చేసుకొనే హక్కు

— అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రవేశించే హక్కు, అన్ని రకాల పనులలోను ప్రమోషనులకు సమాన అవకాశాలు.

— సమానమైన పనికి సమానజీతం

— తల్లీ, బిడ్డల రక్షణ బాధ్యత ప్రభుత్వం స్వీకరించాలి. ప్రసవానికి ముందు, తరువాత శెలవులు పారిశ్రామిక కేంద్రాలలోను, పట్నాలు, పల్లెలలో కూడ క్రెచేలు, శిశుపోషణాలయాలు.

— పారిశ్రామిక, వ్యావసాయక స్త్రీ లందరికీ పనిలో భద్రత. తల్లీ, బిడ్డల రక్షణకు గ్యారంటీ.

— రైతు స్త్రీలకు స్వంతభూమి కలిగి యుండేందుకు, ఫలసాయాన్ని అనుభవించేందుకు హక్కు.

— సామాన్య, సాంకేతిక విద్యలు నేర్చుకునే పూర్తి హక్కు.

— ఎలాంటి తేడాలు, పరిమితులు లేకుండా ప్రభుత్వ సంస్థలన్నిటికీ ఓటు చేయుటకు, ఎన్నుకోబడేందుకు హక్కు.

—ఆస్తి, పెండ్లి, పిల్లల విషయంలో పురుషులతోపాటు సమాన హక్కులు.

—స్త్రీల ప్రజాతంత్ర సంస్థలు పనిచేసేందుకు పూర్తి స్వేచ్ఛ; యితర సంస్థలలో స్త్రీలు పొందగూనే హక్కులు చట్టబద్ధం చెయ్యాలని అవి అమలు జరిగేందుకు అవసరమైన పరిస్థితులు కల్పించాలని ప్రపంచ మహిళా సమాఖ్య కోరింది.

వివిధ దేశాలలో స్త్రీలస్థితి

వివిధ దేశాలలో స్త్రీలస్థితి పరిశీలించితే మనకు మూడు విషయాలు గోచరిస్తాయి.

1. ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో సమానప్రతిపత్తి రాజ్యాంగరీత్యా అంగీకరించటం. అవి అమలు జరిగేందుకు గ్యారంటీ ప్రభుత్వమే స్వీకరించుట. సోవియట్ యూనియన్, చైనా, నూతన ప్రజాతంత్ర దేశాలు, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) యీ తరగతిలోనికి వస్తాయి.

2. రాజ్యాంగ రీత్యా గ్యారంటీలున్నా ఆచరణలో అమలు జరుగక పోవడం. ఈ తరగతిలోనికి పెట్టుబడిదారీ దేశాలు వస్తాయి.

3. ఎలాంటి పౌర హక్కులులేని దేశాలు. వలస, అర్ధవలస దేశాలు, నామమాత్రపు స్వతంత్రింగల దేశాలు యీ తరగతిలోనికి వస్తాయి.

అక్టోబరు విప్లవం యుగయుగాలుగా బానిసత్వంతో మగ్గిపోతున్న స్త్రీలను అన్ని విధాలా పురుషులతో పాటు సమానులుగా ప్రకటించింది. స్త్రీలలోఉన్న అవిద్యను, అజ్ఞానాన్ని పారద్రోలింది. జారు కాలం నాటి రష్యాను, నేటి సోవియట్ యూనియన్‌తో పోల్చిచూస్తే మనకు పరిస్థితి బోధపడుతుంది.

జార్ పరిపాలనలో

జారిస్టు చట్టం ప్రకారం స్త్రీ పురుషుడికి అన్ని విషయాలలోను లొంగి పడివుండాలి. ఒక స్త్రీ తన భర్త హింసలను భరించలేక వదలిపోయినా, పోలీసు సహాయంతో తిరిగి తీసుకొని పోగలడు. భర్త అనుమతి లేనిదే ఆమె ఉద్యోగంచేసే స్వేచ్ఛ లేదు. భార్యల్ని భర్తలు కొట్టడం, హింసించడం సామాన్య విషయం. రష్యాలోని ఆసియా ప్రాంతాలలో భర్త భార్యను చంపినా దిక్కులేదు. స్త్రీలకు ఓటుచేసే హక్కులేదు. విద్య, ఉద్యోగం, ఆస్తి విషయాలలోనూ వారి హక్కులు చాలతక్కువ. స్త్రీ కార్మికులకు పురుషునికూలీలో సగమే ముట్టేది. పల్లె పట్టులలో స్త్రీలకు ప్రత్యేక సంపాదనంటూ లేదు. పెండ్లికాకపూర్వం తండ్రికోరకు, పెండ్లి తరువాత భర్తకోరకు పని చేయవలసి వచ్చేది. తల్లి, బిడ్డలను రక్షించే చట్టమే లేదు.

సోవియట్ పాలనలో

1936 రాజ్యాంగంప్రకారం ఆర్థిక, రాజకీయ, విజ్ఞానిక, ప్రభుత్వ రంగాలలో, యితర కార్యకలాపాలలో స్త్రీలకు సమానహక్కులు గుర్తింపబడినవి.

ఎన్నుకొనుటకు, ఎన్నుకోబడుటకు సోవియట్ స్త్రీలు హక్కు కలిగి యున్నారు. 1946 లో 277 మంది స్త్రీలు సుప్రీం సోవియట్ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1700 మంది స్త్రీలు ప్రాంతీయ రిపబ్లిక్‌లకు ఎన్నికయ్యారు. 4,56,000 మంది స్త్రీలు స్థానిక సోవియట్‌లకు ఎన్నికయ్యారు.

గతంలో పురుషులకు మాత్రమే ఉద్దేశింపబడే ఫ్రాంక్లిపని, గనులలో పనులు స్త్రీలకు యివ్వబడినాయి. ఇంజనీర్లుగాను, షాప్ సూపరింటెండెంట్లుగాను, ఫాక్టరీ డైరెక్టర్లుగాను స్త్రీలు ముందుకొచ్చారు.

ఈ సమిష్టి క్షేత్రాలలో పనిచేసే స్త్రీలకు ప్రత్యేకలెక్క ఉంచబడింది. గతంలోవలే స్త్రీల సంపాదన తండ్రిదిగానో, భర్తదిగానో పరిగణింపబడే స్థితి పోయింది. తన శ్రమఫలితానికి తానే అధిపతి. 1948 లో లెక్కలను బట్టి ఉన్నత విద్య నభ్యసించే వారిలో స్త్రీలు 100 కి 45 మంది ఉన్నారు. పశ్చిమ యూరప్‌లోని పెట్టుబడిదారు దేశాలలో నూటికి ఇరవై కంటే ఎక్కువ లేరంటే ఆశ్చర్యం వేస్తుంది.

యుద్ధకాలంలో స్త్రీలు సమిష్టి క్షేత్రాలలో పండించే పంటలలో నాల్గింట మూడు వంతులు పండించారు. స్త్రీలు 'అబలలు' కాదు 'సబలలనే' విషయం వారి వీరోచిత చర్యల ద్వారా రుజువు చేశారు. 1950 సంవత్సరములో 12,50,000 మంది పిల్లలకి సర్వసరీలలో స్థానం చూపారు. ప్రసవానికి ముందు, తరువాత కూడ 77 రోజులు శెలవుగా ప్రభుత్వం గుర్తించింది. ప్రతి తల్లికి మూడవబిడ్డ

మదాం యుజెనీకాటన్
(ప్రపంచ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు)

పుట్టినప్పటి నుండి ప్రభుత్వ సహాయం అందజేయబడుతోంది.

1956 ఫిబ్రవరిలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ మహాసభ 8 గంటల పనిని 7 గంటలకు తగ్గించింది. ఈ చర్య సోవియట్ స్త్రీల వైజ్ఞానిక స్థాయిని మరింత ఉన్నతపథానికి కొనిపోతుంది.

చైనాలో

చైనా విముక్తి తరువాత నూతన వివాహాలు నిషేధించబడ్డాయి. సివిల్ హిందూకోడ్‌బిల్లును చట్టం చెయ్యాలని మహిళా సంఘాలు ఆందోళన చేస్తూ వస్తూనే ఉన్నాయి. కాంగ్రెసు నాయకులు ఘాటదనులకు తలఒగ్గి ఇప్పటివరకు వాయిదావేస్తూవచ్చారు. ఎట్టకేలకు గతసంవత్సరం హిందూ వివాహబిల్లు చట్టమయింది.

వారసత్వబిల్లు రాజ్యసభలో ప్యాసయి లోక్‌సభముందు ఉంది. ఈ బిల్లులో పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కు ప్రాతిపదిక అంగీకరించబడింది. కాని ఆడపిల్లలకు ఆస్తిపై జన్మహక్కు కలుగ జేయకపోవుటతో యీ చట్ట ప్రయోజనం ఆడపిల్లలకు కలిగే అవకాశాలు చాలతక్కువగా కన్పించుచున్నాయి. అదైనా చట్టంకావడానికి సంవత్సరాలు గడుస్తున్నాయి.

రాజ్యాంగం స్త్రీ పురుష వివక్షతను గుర్తించకపోయినా అది ప్రయోజనం వ్యక్తులకు వర్తించును. లక్షలాది కార్మికులు, వ్యవసాయ కూలీ స్త్రీలు సమానా పనికి సమాన వేతనం లేక అర్థజీతంతోనే కాలం గడుపుతున్నారు.

వైద్యసౌకర్యాలు, ప్రసవసౌకర్యాలులేక అంటువ్యాధులకు గురయి కొంతమంది బాలింతలు గాను, కొంతమంది ప్రతి సంవత్సరం స్త్రీలు వేల సంఖ్యలో చనిపోతున్నారు.

నిరుద్యోగంతోను, చాలిన జీతాలు లేకపోవడంవలన ఆర్థికక సంఖ్యాకులైన ప్రజలు నికృష్టజీవితం గడుపుతున్నారు. విద్యావిహీనులుగా ఉంటున్నారు. చాలీచాలని జీతాలవలన తమ బిడ్డలను పనులకు పంపక తప్పకపోవుటచే మనదేశంలో అవిద్య తొలగుట లేదు. ఈ సమస్య భూసంస్కరణలతో ముడిపడివుంది.

ప్యూడల్ విధానంతో రాజీగా పోయే నైతికవల్ల ఏ మార్పునూ సంతృప్తికరంగా తేలేకపోతోంది. అంటరానితనం నిషేధింపబడినా ఆచరణలో యింకా బలంగానే ఉంది.

కట్నాల సమస్యకూడ ఆడపిల్లల పెండ్లికి పెద్ద అవరోధంగా తయారయింది. ఆంధ్ర శాసనసభలో ప్రవేశపెట్టబడిన కట్నాల నిషేధపు అనధికార బిల్లును చట్టంచెయ్యాలని ఆందోళన చేయవలసిఉంది.

అవిద్యా, అజ్ఞానంవలన ప్యూడల్ సాంప్రదాయాలవలన మూఢ నమ్మకాలు పాతుకుపోయాయి. కులరా, మసూచి మొదలైన అంటువ్యాధులు వచ్చిన సందర్భంలో టీకాలు వేయించుకోడానికిబదులు కొందరు, జాతర్లు చేసి జబ్బు వ్యాప్తికి తోడ్పడుతున్న ఘటనలు యింకా చాల కన్పించుచున్నాయి.

గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర మహిళాసంఘం నాయకత్వాన మహిళల ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కుల సాధనకు, యితర సౌకర్యాల సాధనకు అనేక ఉద్యమాలునడిపాము. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం కొనసాగించాము. ఆ సాంప్రదాయాలను మరింత ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మనపైన బడింది.

ప్రపంచ మహిళాసమాఖ్య మార్చి 8 వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవం జరుపవలసినదిగా విజ్ఞప్తి చేసింది. ఆరోజు మహిళలందరి హక్కుల దినోత్సవం. ఆంధ్ర మహిళలందరం ఆయా పట్టణాలలోను, పల్లెలలోను సమావేశమై నేడు మనస్థితిని పరిశీలించి, మనహక్కుల సాధనకు ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో పురుషులతో పాటు సమాన ప్రతిపత్తి సాధనకు కృషిచెయ్యాలి. యుద్ధోన్మాదులు మరొక యుద్ధాన్ని తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను బట్టబయలు చెయ్యాలి. ధరలు పెరిగిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. ద్రవ్యోల్బణంవలన కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద రైతులు, మధ్యతరగతులవారు అనేక నష్టాలకు గురికావలసివస్తుంది. అందుచేత ధరలను అదుపులో పెట్టేందుకు ఆందోళన కొనసాగించవలసి యుంది.

(1) వారసత్వ బిల్లును ప్యాసుచేయించుకొనుటకు (2) కట్నాల నిషేధపు బిల్లును ప్యాసుచేయించుకొనుటకు (3) ధరల నదుపులో పెట్టించుకునేందుకు (4) కుల, మత భేదాల నంతమొందించేందుకు (5) నిరుద్యోగ పరిష్కారానికి (6) ప్రసూతి కేంద్రాలు నెలకొల్పుటకేసేందుకు, మరుగుదొడ్ల సౌకర్యం సాధించేందుకు (7) మూఢనమ్మకాలనుపారద్రోలేందుకు; (8) శాశ్వత శాంతిని సాధించవలసిన అవసరాన్ని గురించి ప్రచారం తక్షణ కార్యక్రమంగా తీసుకొని పనిచేయాలి అందుకు మార్చి 8వ తేదీన ప్రతినబూనాలి.

శ్రీమతి నాగళ్ల రాజేశ్వరమ్మ

మార్చి 8 న మహిళా దినోత్సవం జరపాలని విజ్ఞప్తి

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం 1945 లో పారిస్‌లో అంతర్జాతీయ మహిళా మహాసభ జరిగింది. ఈ సమావేశానికి 40 దేశాలనుండి 8 కోట్ల మంది స్త్రీలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశంలోనే "అంతర్జాతీయ మహిళా సమాఖ్య" ఏర్పడింది.

1953 జూన్‌లో ద్వితీయ మహాసభ డెన్మార్కు ముఖ్యపట్నంలో కోపెన్‌హేగన్‌లో జరిగింది. ఈమహాసభకు అయిదు ఖండాలనుండి 67 దేశాల ప్రతినిధులు 1990 మంది పాల్గొన్నారు.

ఫ్రాన్సుదేశ ప్రముఖశాస్త్రజ్ఞురాలు మదాం యుజిని కాటన్ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడింది. 151 దేశాల నుండి ఉపాధ్యక్షురాండ్రు ఎన్నుకోబడ్డారు.

స్త్రీల ప్రాథమిక హక్కులు

డెన్మార్కులో జరిగిన మహాసభలో ఆమోదింపబడిన హక్కుల ప్రకటన తీర్మానం స్త్రీల పరిస్థితిని గురించి క్రింది విధంగా చెప్పింది.

"ఒకే రకమైన పనికి లక్షలాది స్త్రీలు పురుషులకంటే తక్కువ జీతాన్ని పొందుతున్నారు. చాల సందర్భాలలో పెండ్లిఅయిన స్త్రీలకు పనిచేసే హక్కులేకుండా పోతున్నది. లక్షలాది స్త్రీలకు ప్రసవకాలపు సెలవు అసెంబ్లేదు. గర్భిణీ స్త్రీలు తమ ఉద్యోగంనుండి తొలగించబడుతున్నారు. క్రెచేలు, శిశుపోషణాలయాలు లేకపోవడంచే శ్రమజేసే స్త్రీల స్థితి అధ్వాన్నంగా తయారయింది. నిరుద్యోగం ఎక్కువవుతున్న సందర్భాలలో ముందు తొలగించబడేవారు స్త్రీలే అవుతున్నారు. నిరుద్యోగులలో స్త్రీలే ఎక్కువగా వుంటున్నారు. ఈ విధంగా స్త్రీలకు పనిచేయడానికున్న హక్కు, సామాజిక జీవితంలో పాల్గొనుటకు అవకాశం తీసివేయబడినవి. చాల దేశాలలో స్త్రీలు ప్రభుత్వ ఉద్యోగాలకు నామినేట్ చేయబడుటకు గాని, ఎన్నుకోబడుటకుగాని హక్కులేదు. సామాన్య, సాంకేతిక విద్యలు నేర్చుకునేహక్కు పరిమితం చేయబడింది. పురుషులతో పాటు స్త్రీలకు చట్టాలు సమానంగా గుర్తించవు. ఈ పరిస్థితులన్నీ స్త్రీలు ఆయా దేశాల ఆర్థిక, సాంఘిక జీవితంలో పాల్గొనే అవకాశం లేకుండా చేస్తున్నాయి."

చాలదేశాలలో యుద్ధప్రయత్నాలు తీవ్రంగా చేస్తూ పౌరసత్వ హక్కులు హరిస్తూ ఉండడంచేత, వలస పాలనవలన స్త్రీల పరిస్థితి దుర్భరంగా తయారవుతోంది. అందుచేత స్త్రీల హక్కుల రక్షణకు, సమానత్వాన్ని సాధించేందుకు పూనుకోవడం అవసరమయింది. అంతర్జాతీయ సమాఖ్య ప్రపంచమంతటా స్త్రీలందరికి క్రింది హక్కులు గ్యారంటీ చెయ్యాలని కోరుతోంది.

— పనిచేసే హక్కు

— ఇష్టమొచ్చిన వ్యాపారము, ఉద్యోగము చేసుకొనే హక్కు

— అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రవేశించే హక్కు, అన్ని రకాల పనులలోను ప్రమోషనులకు సమాన అవకాశాలు.

— సమానమైన పనికి సమానజీతం

— తల్లీ, బిడ్డల రక్షణ బాధ్యత ప్రభుత్వం స్వీకరించాలి. ప్రసవానికి ముందు, తరువాత శెలవులు పారిశ్రామిక కేంద్రాలలోను, పట్నాలు, పల్లెలలో కూడ క్రెచేలు, శిశుపోషణాలయాలు.

— పారిశ్రామిక, వ్యావసాయక స్త్రీ లందరికీ పనిలో భద్రత. తల్లీ, బిడ్డల రక్షణకు గ్యారంటీ.

— రైతు స్త్రీలకు స్వంతభూమి కలిగి యుండేందుకు, ఫలసాయాన్ని అనుభవించేందుకు హక్కు.

— సామాన్య, సాంకేతిక విద్యలు నేర్చుకునే పూర్తి హక్కు.

— ఎలాంటి తేడాలు, పరిమితులు లేకుండా ప్రభుత్వ సంస్థలన్నిటికీ ఓటు చేయుటకు, ఎన్నుకోబడేందుకు హక్కు.

—ఆస్తి, పెండ్లి, పిల్లల విషయంలో పురుషులతోపాటు సమాన హక్కులు.

—స్త్రీల ప్రజాతంత్ర సంస్థలు పనిచేసేందుకు పూర్తి స్వేచ్ఛ; యితర సంస్థలలో స్త్రీలు పొందగూనే హక్కులు చట్టబద్ధం చెయ్యాలని అవి అమలు జరిగేందుకు అవసరమైన పరిస్థితులు కల్పించాలని ప్రపంచ మహిళా సమాఖ్య కోరింది.

వివిధ దేశాలలో స్త్రీలస్థితి

వివిధ దేశాలలో స్త్రీలస్థితి పరిశీలించితే మనకు మూడు విషయాలు గోచరిస్తాయి.

1. ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో సమానప్రతిపత్తి రాజ్యాంగరీత్యా అంగీకరించటం. అవి అమలు జరిగేందుకు గ్యారంటీ ప్రభుత్వమే స్వీకరించుట. సోవియట్ యూనియన్, చైనా, నూతన ప్రజాతంత్ర దేశాలు, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) యీ తరగతిలోనికి వస్తాయి.

2. రాజ్యాంగ రీత్యా గ్యారంటీలున్నా ఆచరణలో అమలు జరుగక పోవడం. ఈ తరగతిలోనికి పెట్టుబడిదారీ దేశాలు వస్తాయి.

3. ఎలాంటి పౌర హక్కులులేని దేశాలు. వలస, అర్ధవలస దేశాలు, నామమాత్రపు స్వతంత్రింగల దేశాలు యీ తరగతిలోనికి వస్తాయి.

అక్టోబరు విప్లవం యుగయుగాలుగా బానిసత్వంతో మగ్గిపోతున్న స్త్రీలను అన్ని విధాలా పురుషులతో పాటు సమానులుగా ప్రకటించింది. స్త్రీలలోఉన్న అవిద్యను, అజ్ఞానాన్ని పారద్రోలింది. జారు కాలం నాటి రష్యాను, నేటి సోవియట్ యూనియన్‌తో పోల్చిచూస్తే మనకు పరిస్థితి బోధపడుతుంది.

జార్ పరిపాలనలో

జారిస్టు చట్టం ప్రకారం స్త్రీ పురుషుడికి అన్ని విషయాలలోను లొంగి పడివుండాలి. ఒక స్త్రీ తన భర్త హింసలను భరించలేక వదలిపోయినా, పోలీసు సహాయంతో తిరిగి తీసుకొని పోగలడు. భర్త అనుమతి లేనిదే ఆమె ఉద్యోగంచేసే స్వేచ్ఛ లేదు. భార్యల్ని భర్తలు కొట్టడం, హింసించడం సామాన్య విషయం. రష్యాలోని ఆసియా ప్రాంతాలలో భర్త భార్యను చంపినా దిక్కులేదు. స్త్రీలకు ఓటుచేసే హక్కులేదు. విద్య, ఉద్యోగం, ఆస్తి విషయాలలోనూ వారి హక్కులు చాలతక్కువ. స్త్రీ కార్మికులకు పురుషునికూలీలో సగమే ముట్టేది. పల్లె పట్టులలో స్త్రీలకు ప్రత్యేక సంపాదనంటూ లేదు. పెండ్లికాకపూర్వం తండ్రికోరకు, పెండ్లి తరువాత భర్తకోరకు పని చేయవలసి వచ్చేది. తల్లి, బిడ్డలను రక్షించే చట్టమే లేదు.

సోవియట్ పాలనలో

1936 రాజ్యాంగంప్రకారం ఆర్థిక, రాజకీయ, విజ్ఞానిక, ప్రభుత్వ రంగాలలో, యితర కార్యకలాపాలలో స్త్రీలకు సమానహక్కులు గుర్తింపబడినవి.

ఎన్నుకొనుటకు, ఎన్నుకోబడుటకు సోవియట్ స్త్రీలు హక్కు కలిగి యున్నారు. 1946 లో 277 మంది స్త్రీలు సుప్రీం సోవియట్ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1700 మంది స్త్రీలు ప్రాంతీయ రిపబ్లిక్‌లకు ఎన్నికయ్యారు. 4,56,000 మంది స్త్రీలు స్థానిక సోవియట్‌లకు ఎన్నికయ్యారు.

గతంలో పురుషులకు మాత్రమే ఉద్దేశింపబడే ఫ్రాంక్లిపని, గనులలో పనులు స్త్రీలకు యివ్వబడినాయి. ఇంజనీర్లుగాను, షాప్ సూపరింటెండెంట్లుగాను, ఫాక్టరీ డైరెక్టర్లుగాను స్త్రీలు ముందుకొచ్చారు.

ఈ సమిష్టి క్షేత్రాలలో పనిచేసే స్త్రీలకు ప్రత్యేకలెక్క ఉంచబడింది. గతంలోవలే స్త్రీల సంపాదన తండ్రిదిగానో, భర్తదిగానో పరిగణింపబడే స్థితి పోయింది. తన శ్రమఫలితానికి తానే అధిపతి. 1948 లో లెక్కలను బట్టి ఉన్నత విద్య నభ్యసించే వారిలో స్త్రీలు 100 కి 45 మంది ఉన్నారు. పశ్చిమ యూరప్‌లోని పెట్టుబడిదారు దేశాలలో నూటికి ఇరవై కంటే ఎక్కువ లేరంటే ఆశ్చర్యం వేస్తుంది.

యుద్ధకాలంలో స్త్రీలు సమిష్టి క్షేత్రాలలో పండించే పంటలలో నాల్గింట మూడు వంతులు పండించారు. స్త్రీలు 'అబలలు' కాదు 'సబలలనే' విషయం వారి వీరోచిత చర్యల ద్వారా రుజువు చేశారు. 1950 సంవత్సరములో 12,50,000 మంది పిల్లలకి సర్వసరీలలో స్థానం చూపారు. ప్రసవానికి ముందు, తరువాత కూడ 77 రోజులు శెలవుగా ప్రభుత్వం గుర్తించింది. ప్రతి తల్లికి మూడవబిడ్డ

మదాం యుజెనీకాటన్
(ప్రపంచ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు)

పుట్టినప్పటి నుండి ప్రభుత్వ సహాయం అందజేయబడుతోంది.

1956 ఫిబ్రవరిలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ మహాసభ 8 గంటల పనిని 7 గంటలకు తగ్గించింది. ఈ చర్య సోవియట్ స్త్రీల వైజ్ఞానిక స్థాయిని మరింత ఉన్నతపథానికి కొనిపోతుంది.

చైనాలో

చైనా విముక్తి తరువాత నూతన వివాహాలు నిషేధించబడ్డాయి. సివిల్ హిందూకోడ్‌బిల్లును చట్టం చెయ్యాలని మహిళా సంఘాలు ఆందోళన చేస్తూ వస్తూనే ఉన్నాయి. కాంగ్రెసు నాయకులు ఘాటదనులకు తలఒగ్గి ఇప్పటివరకు వాయిదావేస్తూవచ్చారు. ఎట్టకేలకు గతసంవత్సరం హిందూ వివాహబిల్లు చట్టమయింది.

వారసత్వబిల్లు రాజ్యసభలో ప్యాసయి లోక్‌సభముందు ఉంది. ఈ బిల్లులో పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కు ప్రాతిపదిక అంగీకరించబడింది. కాని ఆడపిల్లలకు ఆస్తిపై జన్మహక్కు కలుగ జేయకపోవుటతో యీ చట్ట ప్రయోజనం ఆడపిల్లలకు కలిగే అవకాశాలు చాలతక్కువగా కన్పించుచున్నాయి. అదైనా చట్టంకావడానికి సంవత్సరాలు గడుస్తున్నాయి.

రాజ్యాంగం స్త్రీ పురుష వివక్షతను గుర్తించకపోయినా అది ప్రయోజనం వ్యక్తులకు వర్తించును. లక్షలాది కార్మికులు, వ్యవసాయ కూలీ స్త్రీలు సమానా పనికి సమాన వేతనం లేక అర్థజీతంతోనే కాలం గడుపుతున్నారు.

వైద్యసౌకర్యాలు, ప్రసవసౌకర్యాలులేక అంటువ్యాధులకు గురయి కొంతమంది బాలింతలు గాను, కొంతమంది ప్రతి సంవత్సరం స్త్రీలు వేల సంఖ్యలో చనిపోతున్నారు.

నిరుద్యోగంతోను, చాలిన జీతాలు లేకపోవడంవలన అర్థక్షధిక సంఖ్యాకులైన ప్రజలు నికృష్టజీవితం గడుపుతున్నారు. విద్యావిహీనులుగా ఉంటున్నారు. చాలీచాలని జీతాలవలన తమ బిడ్డలను పనులకు పంపక తప్పకపోవుటచే మనదేశంలో అవిద్య తొలగుట లేదు. ఈ సమస్య భూసంస్కరణలతో ముడిపడివుంది.

ప్యూడల్ విధానంతో రాజీగా పోయే నైతికవల్ల ఏ మార్పునూ సంతృప్తికరంగా తేలేకపోతోంది. అంటరానితనం నిషేధింపబడినా ఆచరణలో యింకా బలంగానే ఉంది.

కట్నాల సమస్యకూడ ఆడపిల్లల పెండ్లికి పెద్ద అవరోధంగా తయారయింది. ఆంధ్ర శాసనసభలో ప్రవేశపెట్టబడిన కట్నాల నిషేధపు అనధికార బిల్లును చట్టంచెయ్యాలని ఆందోళన చేయవలసిఉంది.

అవిద్యా, అజ్ఞానంవలన ప్యూడల్ సాంప్రదాయాలవలన మూఢ నమ్మకాలు పాతుకుపోయాయి. కలరా, మసూచి మొదలైన అంటువ్యాధులు వచ్చిన సందర్భంలో టీకాలు వేయించుకోడానికిబదులు కొందరు, జాతర్లు చేసి జబ్బు వ్యాప్తికి తోడ్పడుతున్న ఘటనలు యింకా చాల కన్పించుచున్నాయి.

గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర మహిళాసంఘం నాయకత్వాన మహిళల ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కుల సాధనకు, యితర సౌకర్యాల సాధనకు అనేక ఉద్యమాలునడిపాము. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం కొనసాగించాము. ఆ సాంప్రదాయాలను మరింత ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మనపైన బడింది.

ప్రపంచ మహిళాసమాఖ్య మార్చి 8 వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవం జరుపవలసినదిగా విజ్ఞప్తి చేసింది. ఆరోజు మహిళలందరి హక్కుల దినోత్సవం. ఆంధ్ర మహిళలందరం ఆయా పట్టణాలలోను, పల్లెలలోను సమావేశమై నేడు మనస్థితిని పరిశీలించి, మనహక్కుల సాధనకు ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో పురుషులతో పాటు సమాన ప్రతిపత్తి సాధనకు కృషిచెయ్యాలి. యుద్ధోన్మాదులు మరొక యుద్ధాన్ని తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను బట్టబయలు చెయ్యాలి. ధరలు పెరిగిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. ద్రవ్యోల్బణంవలన కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద రైతులు, మధ్యతరగతులవారు అనేక నష్టాలకు గురికావలసివస్తుంది. అందుచేత ధరలను అదుపులో పెట్టేందుకు ఆందోళన కొనసాగించవలసి యుంది.

(1) వారసత్వ బిల్లును ప్యాసుచేయించుకొనుటకు (2) కట్నాల నిషేధపు బిల్లును ప్యాసుచేయించుకొనుటకు (3) ధరల నదుపులో పెట్టించుకునేందుకు (4) కుల, మత భేదాల నంతమొందించేందుకు (5) నిరుద్యోగ పరిష్కారానికి (6) ప్రసూతి కేంద్రాలు నెలకొల్పుటకేసేందుకు, మరుగుదొడ్ల సౌకర్యం సాధించేందుకు (7) మూఢనమ్మకాలనుపారద్రోలేందుకు; (8) శాశ్వత శాంతిని సాధించవలసిన అవసరాన్ని గురించి ప్రచారం తక్షణ కార్యక్రమంగా తీసుకొని పనిచేయాలి అందుకు మార్చి 8వ తేదీన ప్రతినబూనాలి.

పరిశోధనలు

వాలుగు కొలతల విశ్వం

— శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మనం సృష్టిని మూడు కొలతలు గలదాన్నిగా గ్రహించటానికి అలవాటు పడ్డాం. ప్రతివాస్తవ పదార్థానికీ మూడు కొలతలు - పొడుగూ, వెడల్పూ, ఎత్తూ - ఉంటాయి. మనం ఒక్కొక్కప్పుడు వస్తువుల తాలూకు ఒకే కొలతను గురించి మాట్లాడతాం. "ఫలాని బస్తీనుంచి ఫలాని పాలెంకు రెండున్నర మైళ్లు" అంటాం. "నాచొక్కాకు రెండున్నర గజాల గుడ్డచాలు," అంటాం. "రెండు ఇటుకల మందంగోడ," అంటాం. కాని మిగిలిన కొలతలతో మనకు పని లేక ఒకే కొలతగురించి మాట్లాడుతున్నాంగాని బస్తీనుంచి పాలెం వెళ్ళే రోడ్డూ, చొక్కా గుడ్డా, గోడకూ ఇతర కొలతలు లేకపోయి. అట్లాగే

చిన్నారిలోకం

తెలుసా? అట్లాసు అంటే?

ప్రపంచదేశ పటాల పుస్తకాన్ని మనం 'అట్లాస్' అని అంటున్నాం. నిజానికి ప్రపంచ పటాల పుస్తకంపేరు 'అట్లాస్' అని అనుకొంటున్నారా? కాదు. ఆ పుస్తకానికి ఆ పేరు విచిత్రంగా వచ్చింది. ఆ విచిత్రం ఏమిటో మీకు తెలీదుకదూ! చెబుతా వినండి.

ఇది చాలకాలం క్రితం కథ. ఆఫ్రికాలో 'మొరెటేనియా' దేశపు రాజుగారిపేరు అట్లాసు. ఈ అట్లాసుగారు ఉత్తగప్పాలరాయుడు. లేత లేత సారకారయలు తెగనరికే బాపతు, 'ఈ ప్రపంచాన్ని నా భుజాలమీద ఎత్తుకుని మోయగలను!'. ఇది ఆయన సొద!

దీనికితోడు మరో గాథ కూడా ఉంది. 'అట్లాస్' అనే పేరున్న పర్వతములు ఆకాశాన్ని మోస్తున్నాయని ఓ పాత కథ ఉంది మరి?

మొట్ట మొదటగా ప్రపంచ పటాల పుస్తకం తయారుచేసిన 'మెర్కేటర్' అనే అతను ఈ పాతగాథల నన్నిటినీ తెలుసుకొన్నాడు. ఆ కారణంగా తాను తయారుచేసిన పుస్తకమ్మీద 'అట్లాసు' రాజుగారు ఈ ప్రపంచాన్ని మోస్తున్నట్లు ఓ బొమ్మ వేశాడు.

ఆనాటి నుంచీ ఆ పుస్తకం 'అట్లాసు' అయికూచుంది.

— అల్లంకి జగదీశ్వరి.

విచిత్ర గోపురం

ప్రపంచంలో ఎత్తయిన కట్టడాల్లో 'ఈఫెల్' గోపురం మూడోది. ఇది పారిస్‌లో ఉంది. దీని ఎత్తు 985 అడుగులు. స్టీల్ గడియై నాలుగు ఊక్కు-స్తంభాలు ఆధారంగా ఈ గోపురాన్ని నిర్మించారు. ఈ గోపురం అంతా ఊక్కు దూలాలతోనే తయారయింది. ఊక్కు-స్తంభాలమధ్యగుండా పెద్ద పెద్దఓడలుకూడా వెళ్ళిపోతుంటాయి. ఫ్రాన్సు దేశం చూడవచ్చే యాత్రీకులందరూ ఈ గోపురాన్ని చూడకుండా వెళ్ళరు.

వానకు పుట్టినిల్లు

ప్రపంచంలోకల్లా 'చెర్రాపుంజీ'లో అంతులేని వర్షంకురుస్తుంది. 1955 లో 'చెర్రాపుంజీ'లో 893 దుక్కుల వానకురిసింది. ఇంతమాత్రానికే ఆశ్చర్యపోకండి. అస్సాంలో షిల్లాంగ్ నగరానికి 31 మైళ్లదూరంలో 'మాన్‌సిన్‌రామ్' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో 1955 లో ఎంత వాన కురిసిందో తెలుసా? 1112 దుక్కులకు వైచిలుకు కురిసింది. 1954 లో కూడా 'చెర్రాపుంజీ'ని మించింది.

['చిట్రగుంట' బాలల వ్రాత పత్రికనుంచి]

కృష్ణా జిల్లా

కురుమద్దాల

బాలసంఘం ఆధ్వర్యాన ఏప్రియల్‌లో పామర్రు ఫిర్కా బాల మహాసభలు, ఆటల పోటీలు, చిత్రకళా ప్రదర్శన, విజ్ఞాన వినోద ప్రదర్శనములు జరుపబడును. ఫిర్కా బాలలందరూ పాల్గొని సభలను జయప్రదము చేయవలసినదిగా కోరుచున్నాము. ఇతర ఫిర్కా గ్రామాల వారు ప్రత్యేకానుమతితో పాల్గొనవచ్చును. వివరములకు కార్యదర్శికి వ్రాయండి.

చిన్నారిలోకం ఉగాదికి జరుపబోవు చిత్రకళాప్రదర్శనలో పాల్గొనవలెనని తీర్మానించిరి.

వక్కలగడ్డ

బాలసంఘం తరఫున శివరాత్రి (మార్చి 10) రోజున చెడుగుడు, కో-కో, దస్తూరి, డిబేట్ పోటీలు జరుపబడును. ఇతర గ్రామాలవారు పాల్గొనవచ్చు. వివరములకు పాతూరి శ్రీనివాసరావు, కార్యదర్శి వక్కలగడ్డకు వ్రాయండి.

మొవ్వ

బాలసంఘం తరఫున 20-2-56 న ఆటల పోటీలు జరిగాయి. శ్రీ భీమరాజు, శ్రీ ప్రకాశరావుగార్ల అధ్యక్షతన దస్తూరి డిబేట్ పోటీలు జరిగాయి. తిరిగి మార్చి 20 న దస్తూరి, డిబేట్, చెడుగుడు, కో-కో, టగ్-ఆఫ్-వార్, రన్నింగ్ రేస్, పోటీలు జరుపబడును అని కార్యదర్శి తెలియజేయుచున్నారు. ఇతర గ్రామములవారు పాల్గొనవచ్చు. వివరములకు—

వై. సుఖదేవ్, అధ్యక్షులు, బాలసంఘం, మొవ్వ.

కోమట్లపేట

గ్రామాభ్యుదయ బాలసంఘ సాధారణ సభ 11-2-'56 న జరిగింది. ఆ సభలో ప్రత్యేకాహ్వానంపై యువజన నాయకులు కొందరు పాల్గొన్నారు. బాలసంఘం భావి కార్యక్రమం గురించి చర్చలు చాల జరిగాయి. 'అల్లరిపిల్లలు' అనే నాటిక ప్రదర్శించుటకు తీర్మానం చేయబడింది.



తెనాలి రామలింగకవి కథలు చాల మీరు వినే వుంటారు. ఇంచుమించు ఇలాంటి కథలే ఆయా దేశాల్లోనూ ఉన్నాయి. ఉదాహరణకు పైనావారు చెప్పుకునే ఓ కథ వినండి. ఇది మన రామలింగకవి కథలాగానే వుంటుంది.

మన రామలింగకవి ఎంత చమత్కారమైనవాడో 'అవంతి' కూడా అంత చమత్కారమైనవాడు. 'అవంతి' పైనావారి కథకుడు.

ఓ రాత్రి నలుగురు దొంగలు అవంతి ఇంటిని కొల్లగొట్టడానికి వొచ్చారు. ఇంటో జొరబడి ఉన్న సామాను మూటలుగట్టి నెత్తి నెత్తుకున్నారు. బయల్దేరారు. నలుగురు దొంగలూ వాకిలి దాటేసరికి, వెనుక నించి మరొకాయన వొస్తున్నట్టు అలికిడి అయింది. దొంగలు వెనక్కి తిరిగి చూశారు. కొత్తమనిషి చేతిలో కొద్ది సామానుకూడా వుంది.

'ఏయ్, ఎవరు నువ్? ఏం చేస్తున్నావ్?' అనడిగారు దొంగలు.

"అబ్బే, ఏం లేదండి ఈ ఇల్లు మనదేలెండి!" అన్నాడు అవంతి. తర్వాత నెమ్మదిగా తాపీగా దొంగలతో ఇలా అన్నాడు. "నేను చాల రోజులనించి ఇల్లు మారదామని అనుకుంటున్నాను. చూడండి. ఈ సామానులు చేరవెయ్యడానికి మనుషులు దొరక్క మహా ఇబ్బందిపడుతున్నాను. చూశారా! మీరు ఎంతో మంచివాళ్ళు కనక నాకు చక్కని సహాయం చేస్తున్నారు. పదండి. అదుగో! ఆ కనిపించేదే లెండి నా కొత్త ఇల్లు!" అంటూ అవంతి కొత్త ఇంటి దోవతీశాడు. దొంగలు నలుగురూ నోరు మెదపకుండా సామాన్లని కొత్త ఇంటో పడేసి మరీవెళ్లారు.

డబ్బు విలువ

ఓ కోటీశ్వరుడు ఉన్నాడు. నాకన్లు నాకన్లు బోలెడుమంది ఉండేవాళ్లు. కోటీశ్వరుడు మాటకుముందు "డబ్బు ఉంటేనే బ్రతుకు; అది లేకపోవడమే చావు" అని అనేవాడు. కోటీశ్వరుడి దంభాలు విని విని విసుగెత్తిపోయారు ఇంటి పనివాళ్ళు.

ఓసారి కోటీశ్వరుడు కొత్తరకం వంగమొక్కల్ని నాటించాడు. కాని అవి ఎదుగూ బొదుగూ లేకుండా అలానే వుండిపోయాయి.

కోటీశ్వరుడు తోటమాలిని పిలిచాడు. మొక్కలు ఎదగడానికి ఏం చెయ్యాలి అని అడిగాడు.

'ఏం లేదండి! ప్రతి మొక్క తల్లే. వేరు కిందా ఒక్కో కాని పెట్టాలండి! దాంతో మొక్కలు తెల్లారేసరికి మంచి ఏపుగా పెరుగుతాయండి!" అన్నాడు తోటమాలి.

"అదేమిటి?" అన్నాడు కోటీశ్వరుడు.

తోటమాలి వింతగా మొదవి విరిచి "ఏముందండి? మీరు ఎప్పుడూ అంటుంటారు కదా డబ్బుంటేనే బ్రతుకు లేకుంటేచావు అని!"

దాంతో కోటీశ్వరుడి ముఖంకుళ్లిన గుమ్మడికాయ వాటం అయిందటే నమ్మండి!

అమరజీవి

[5 వ పేజీ తరువాయి]

మా...? జాఫర్ లంచంపుచ్చుకోవడం!? మీకు కళ్లారామాశారా?

1 వ ధన: చిత్తం...

సులైమాన్: ఆఁ...హా...మీరే లంచం యిస్తున్నారా?

1 వ ధన: చి...చిత్తం!

సులైమాన్: (లేచి నుంచొని) ఎన్నాళ్ళనుంచి ఈ నాటకం?

1 వ ధన: సంవత్స...రం...తో తుంది!

సులైమాన్: (మరింత కోపంగా) సంవత్సరమా?...ఇన్నాళ్లు...మీరేం చేస్తున్నారు?...మంత్రికి గులాంల్లా లంచం కిట్టి...నోరుమూసుకున్నారా?

ధనవంతులు: .....

సులైమాన్: మాటాడరేం?... ఎవరిచ్చారు లంచం?

1వ ధన: నలుగురమూ యిచ్చాం! ఇంకా కొందరు వున్నారు కానీ...

సులైమాన్: రా లేదు!..... ఇన్నాళ్లు యెందుకూరుకున్నారు?... ఇవాళే యెందుకు చెప్పాల్సివచ్చింది?

1వ ధన: మంత్రిగారు లేని సమయంలో...

సులైమాన్: ఏం...మంత్రిద్వారా భయమా?— (పళ్ళు కొరికి) లంచం యే మిచ్చారు?

1వ ధన: (లెదురుతూ, బుర్ర గోక్కొని) నే...నేను డబ్బుయిచ్చేవాణ్ని...! వాళ్లు...బట్టలూ,బియ్యం ఆవీ...ఇవీ...యిచ్చేవారు!

సులైమాన్: అవ్వన్నీ...ఇంట్లోకి చేరవేసుకునేవాడా?

1వ ధన: ఔ...ను!

సులైమాన్: (గట్టిగా)మాశారా?

1 వ ధన: మా...మాశాను!

సులైమాన్: జాఫర్ ... లంచం పుచ్చుకున్నాడని ఋజువు చెయ్యాలి!

1వ ధన: అందుకు...ఖజానా... తెరిపించి చూస్తే...

సులైమాన్: ఖజానా?...ఎందుకూ తెరిపించడం?

1 వ ధన: మొన్న లక్షలుకొలదీ ధనం 'పన్నుల'ని ఆయన వసూల్ చేశాడు! అది వున్నదోలేదో ... చూస్తే తెలిసిపోతుంది!

సులైమాన్: (చప్పట్లు చరిచి) ఎవరక్కడ...?

సేవకుడు: (వచ్చి) చిత్తం!

సులైమాన్: ఖజానాధికారిని పిలువు!

సేవకుడు: చిత్తం!

(వెళ్ళిపోతాడు. కొన్ని క్షణాల తర్వాత ఖజానాధికారి ప్రవేశం)

ఖజానాధికారి: ప్రభువులకు విజయం!

సులైమాన్: ఖజానా తెరిపించి... అందులో ఎంతసొమ్ము వున్నదో చెప్పు...!

ఖజా: చిత్తం!

(వెళిపోతాడు-తిరిగిప్రవేశం)

ఖజా: ప్రభూ! పాతికవేలు మాత్రం వున్నాయి!

సులైమాన్; (మండిపడి) ఆహాఁ...! పాతికవేలా...? చక్రవర్తి ఖజానాలో పాతికవేలు! మిగిలేదేముంది?

ఖజా: కొత్తభూముల్ని సాగులోకి తెచ్చేందుకు...

సులైమాన్: ఆపు...!...సేనాధిపతిని రప్పించు!

ఖజా: చిత్తం!

(వెళ్ళిపోతాడు)

[సేనాధిపతి, ఖజానాధికారి ప్రవేశం]

సులైమాన్: సేనాధిపతి!

సేనాధిపతి: చిత్తం!

సులైమాన్: జాఫర్...ని తక్షణం ఉరితియ్యండి!

సేనాధిపతి: (ఆశ్చర్యంగా)మంత్రిగారినా?

సులైమాన్: ఔను...!...జాఫర్ మంచివాడనుకున్నాను. నీతీ, నిజాయితీగలవాడనున్నాను. కానీ...ఇలా చేస్తాడని అనుకోలేదు! ఇంత నీచుడు రాజద్రోహి ఔతాడని అనుకోలేదు!

సేనాధిపతి: నేను సెలవు తీసుకుంటాను!

సులైమాన్: ఆగు...! రేపు ఉదయములోగా జాఫర్ యెక్కడున్నా సరే...వెదికితెచ్చి ఉరితియ్యాలి!... ఆ జాఫర్,...రాజద్రోహానికి పాల్పడిన పరమనీచుడి శవంకి సమాధి జరగడానికి వీల్లేదు! నాలుగు రాజవీధులు కలిసే...రాజబాటమధ్య ఆ శవం పడెయ్యండి! అనీచుడిశవంనికాకులూ, గద్దలూ పొడుచుకొని తినాలి!... ఆ ద్రోహి శవాన్ని యెవర్నా ముట్టుకొనివ్వవద్దు!... ఇది రాజాజ్ఞ! రాజాజ్ఞని ఉల్లంఘించినవార్ని బంధించి తీసుకురా! తెలిసిందా?

సేనాధిపతి: చిత్తం!

[వెళ్ళి పోతాడు-తెర]

[తెరలో భయంకరమైన శబ్దం! కీచురాళ్ళు ... మెదదయిన వాటి గొడవ!— కొన్ని క్షణాల్లో 'అమ్మా' అన్న పెద్ద అరుపు వినిపిస్తుంది!]

మూడవరంగం

దృశ్యం: రాజవీధి

సమయం; ఉదయం.

[దిగువ 'జాఫర్' శవం పడివుంటుంది. రక్తంతో బట్టలు తడిసి వుంటాయి. దూరంగా ఇద్దరు రాజభటులు నుంచుని వుంటారు. వెనుక నుంచి 'కావ్ కావ్' మన్న కాకుల అరుపులు వినిపిస్తూ వుంటాయి. అటూ యిటూ మనుష్యులనడుస్తూవుంటారు]

ఒకరు ప్చ్...ప్చ్...! పాపం!

మరొకరు: ఏంగతి పట్టిందయ్యా?

ఇంకొకరు: ఎవరండీ యితను?

మరొకరు: మంత్రి జాఫర్!

ఇంకొకరు: అయ్యో ...! ఆ వీదల పాలిటి దేవుడా!...ఎవరిలా చేశారు?

మరొకరు: రాజుగారు!

ఇంకొకరు: ఎందుకూ?

మరొకరు: రాజద్రోహానికి!

భటుడు: ఏయ్...! వెళ్ళండికక్కణ్ణుంచి...!

(వారు వెళ్ళిపోతారు)

[కొన్ని క్షణాల్లో 'ఆలీ' ప్రవేశం. గళ్ళలుంగీ, బనీను. గడ్డంతో పువుటాడు. బట్టమాసి చినిగి వుంటాయి]

ఆలీ: (ఆశ్చర్యంగా) అయ్యో..! జాఫర్ మహానుభావుడు!...ఏమిటి... అన్యాయం? ఈ మహానుభావుణ్ణి చంపిందెవరు? (దగ్గరగా వెళ్ళి) ... మహానుభావా! నిన్నెవరిలా చేశారు? నిన్ను చంపినదెవరు ?? ఆ నీచుణ్ని యిప్పుడు యీ క్షణం... పీకె నులిమి చంపేస్తాను!

రాజభటుడు: ఏయ్...! ఇది రాజాజ్ఞ! రాజుగారే అతన్ని చంపించారు, నువులే...!

ఆలీ: ఏమిటీ...! రాజాజ్ఞా?... రాజుగారే చంపించారా?— ఈ మహానుభావుణ్ణి పవిత్రంగా సమాధి చేస్తాను!

రాజభటుడు: వీల్లేదు! ఈ శవం ముట్టుకుంటే...నీకూ అగతే పడుతుంది!

ఆలీ: హుఁ...!

రాజభటుడు: ప్రాణంమీద తీపి వుంటే...మర్యాదగా తప్పుకో!

ఆలీ: ప్రాణం మీద తీపి...! అది యేనాడో చచ్చింది! ఈమహానుభావుడు మరణించిన తర్వాత, మా ప్రాణాలో లెఖ్ఖా!... పేదలకల్పవృక్షం! పేదలెందరికో యిళ్లు కట్టించేడు! రైతులకి భూముల్ను ఇచ్చాడు! పేదలకోసం...తన జీవితాన్నే అర్పించాడు, జాఫర్ లేనిదే...పేదవాళ్లెందుకు?

రాజభటుడు: ఆలీ! ... అయిపోయిన దానికి ఎంతవిచారిస్తే మాత్రం...యేంలాభం? లే...వెళ్లు!

ఆలీ: కాని...ఆయన్ని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుంది...' ఎందరో బీదవాళ్ల కడుపులు మాడ్చేడు చక్రవర్తి! ఎందరినో...చిత్రవధచేసి హింసించాడు! జాఫర్ కోసం యెందరు విచారిస్తారో ఆలోచించాడా?...అధికారం తన చేతిలో వుంటే, పేదవారి కల్పవృక్షాన్ని నాశనం చెయ్యమనా? అధికారం యిందుకేనా యిస్తా?...అధికారాన్ని దుర్వినియోగం చేసుకునే యీ అధికార్లనాశనం కావాలి! జాఫర్ మహానీయుని మరణంతోనే పేమందరమూ మరణించాం! ప్రాణమున్న శవాలం...! జాఫర్‌ని పవిత్రంగా సమాధి చేస్తాను! ఆయన చచ్చిన తర్వాత శిక్షలు ఒకలెఖ్ఖా! లెండి...నా జాఫర్ శవాన్ని తీసికోనివ్వండి!

[జాఫర్ రాజభటుల్ని తోసుకొని ముందుకువెళ్లి 'జాఫర్' శవంని యెత్తుకుంటాడు.]

రాజభటులు: ముందు చక్రవర్తి దగ్గరకు పద!

ఆలీ: పదండి! ఆ కఠిన పాషాణాన్నే అడుగుతాను!

[తెర]

నాల్గవ రంగం

దృశ్యం: రాజనందిరం

సమయం: ఉదయం.

[చక్రవర్తి సింహాసనం మీద కూర్చొని వుంటాడు. ముందుబల్లమీద పళ్ళు పళ్ళెంలో వుంటాయి. దాసిది విసురుతూ వుంటుంది.

(సేవకుడు ప్రవేశం)

సేవకుడు: ప్రభూ! ఆలీ అనే పేదవాడు...జాఫర్ శవాన్ని సమాధి చేస్తాడట! బంధించి తీసుకువచ్చారు!

సులైమాన్: (ఉగ్రుడయి) ఆహా...! ఎవరా మూర్ఖుడు? తీసుకురండి...

(ఆలీ జాఫర్ శవంతో ప్రవేశం)

ఆలీ: (శవాన్ని క్రిందపడుకోబెట్టి) ఆ మూర్ఖుణ్ణి నేనే!

సులైమాన్: ఆహా...! రాజాజ్ఞనే ధిక్కరించావా?

ఆలీ: చిత్తం!

సులైమాన్: ఆఁ ... ఎన్నిగుండెలు? ... నీకతికూడా ... అదే తెలుసా?

ఆలీ: తెలుసు!

సులైమాన్: హుఁ ... తెలిసి వుండే చేశావా?

ఆలీ: తమరు, జాఫర్ రాజద్రోహి అని తెలిసివుండే శిక్షించారా?

సులైమాన్: ఏమిటీ ...? నన్నే అడుగుతున్నావా?... నేనెవర్నో తెలుసా?

ఆలీ: తెలుసు! సులైమాన్ చక్రవర్తిని అడుగుతున్నాను!

సులైమాన్: ఛీ ... ! నీచుడా! (పళ్ళెంతోనేసి) ఏమిటా పొగరు?

ఆలీ: శాంతించండి ప్రభూ! నీచుణ్ని నేను కాదు! పొగరు నాదిగాదు! అన్యాయంగా జాఫర్ మీద చాడీలు చెప్పినవాళ్ళు నీచులు! ముందూ, వెనకా ఆలోచించకుండా జాఫర్‌ని శిక్షించినవారిది పొగరు!

సులైమాన్: ఆహా...! ఏం కూశావ్? నాదిపొగరుభోత్తనమా?... జాఫర్ రాజద్రోహి కాదా?

ఆలీ: కాదు!... జాఫర్...పేదల పాలిటి నిధి!

సులైమాన్: నిధి...! ధనవంతుల డబ్బు దోచుకు సేవాడు...

ఆలీ: దొంగకాదు! కూర...!! ధనవంతులు ప్రజల్ను దోపిడీచేసి... నల్లబజారు చేస్తూవుంటే ... వారికి పన్నులు విధించి...తిండిలేక మాడే మాకు దానంచేశాడు జాఫర్! ఇదేనా...రాజద్రోహం? వర్తకులు సరుకులు మాయంచేసి ... దొంగచాటుగా అమ్మితే...వార్ని...శిక్షించడం రాజద్రోహమా?

సులైమాన్: ఖజానాలో సొమ్ము ఏమయింది?

ఆలీ: ఖర్చు అయింది!

సులైమాన్: లేబు ఖర్చా?

ఆలీ: హుఁ...ఒక్క దమ్మిడీ ఆయన తనకోసం ఖర్చుచేసుకోలేదు! ఆయనింటికివెళ్ళి...ఆయన భార్యా, పిల్లల్నూ చూడండి! చక్రవర్తి ముఖ్యమంత్రి భార్యాపిల్లలు సామాన్యమయిన దుస్తులు వేసుకుంటారా?— లెక్కలుచూస్తే ఖజానా సొమ్ము యేమయిందో తెలుస్తుంది!

(ఖజానాధికారి ప్రవేశము)

ఖజానాధికారి: ప్రభూ! లెక్కలు చూస్తే...సరిగా అంతా తెలిసింది! జాఫర్ ఒక్కదమ్మిడీకూడా తినలేదు. (పాతికవేల సంచి ముందుపెడతాడు)

(సులైమాన్ ముఖం మారిపోతుంది.)

సులైమాన్: ఆలీ! జాఫర్ గొప్పవాడన్నావ్! సరే...'నీ దరిద్రం తీరా ధనంయిస్తాను! జాఫర్‌ని మర్చిపో...'...జాఫర్ నా సొమ్ము దానంచేశాడుకాని...జాఫర్‌ది కాదు! (అటు తిరిగి) ఆ సంచి యిలాయివ్వు! (సంచి విప్పి, రూపాయలు క్రింద పోస్తూ) అవన్నీ నీవి...! తీసుకో!! జాఫర్‌ను మర్చిపో...!

ఆలీ: (పైకి చేతులుజాచి) జాఫర్ దేవా! ఎంత మంచివాడవయ్యా! నీవు బ్రతికినన్నాళ్ళూ మా కోర్కెలు తీర్చావు! మరణించికూడా...యీ బీదవార్ని మరచి పోలేదు! నిన్ను వంపించిన చక్రవర్తి చేతనే నాకు, నా తోటివారికి...ధనాన్ని యిప్పించావు! నీ శవంని పవిత్రంగా సమాధి చేసి పూలతో పూజిస్తాను! నువ్వు చావలేదు!! నువ్వు 'అమరజీవివి...!

సులైమాన్: (కన్నీళ్ళతో)ఔను! జాఫర్... అమరజీవి...! జాఫర్... నీ ఆత్మకి శాంతి కలుగుగాక!

(తెర)

కస్తూరి బాల ప్రజానాట్యమండలి, (భట్టిప్రోలు) వారు ప్రదర్శించిన రిక్షావాలా నాటికలో ఒక దృశ్యం ఇది.

పరిశోధనలు

(4 వ పేజీ తరువాయి)

అన్నది ఒక వాదనకాదు. ఎందుచేతనంటే మనం టెలిస్కోపుల ద్వారా అనెబ్యులాను చూడగలుగుతున్నాం. కాని గడచిన 8,70,000 ఏళ్ళ కాలంలో అది ఎలామారిందీ మనం తెలుసుకోవాలంటే మనకు 8,70,000 ఏళ్ళు పడుతుంది!

అంద్రోమిడాను చూసిన టెలిస్కోపుతోనే ఇతర నక్షత్రాలను కూడా చూస్తున్నాం. ఈ నక్షత్రాలలో కొన్ని ఉన్నట్టుండి అనేక రెట్లు ప్రకాశవంతమవుతాయి. ఒకేరాత్రి ఒకగంట వ్యత్యాసంలో రెండు నక్షత్రాల ప్రకాశం విజృంభించిందనుకుందాం. ఈ రెంటి విజృంభణకూ మధ్యగల కాలవ్యవధి పరిశీలకులమైన మన దృష్టిలో ఒకగంటే కావచ్చు. కాని ఆ రెండు సంఘటనలకూ వాస్తవంగా అనేకవేళ్ళు తేడాఉండవచ్చు.

ఐన్‌స్టయిన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం అతి విస్తృతమైనది. అది అనేక కొత్త పరిశీలనలకూ, పరిశోధనలకూ దారితీయటమే గాక, అనేక ఇతర సిద్ధాంతాలను పరస్పరం సమన్వయించటానికికూడా రాచబాటగా ఉపయోగపడింది. వైజ్ఞానిక శకకర్తలలో న్యూటన్ తరవాత ఈయూనానికిఐన్‌స్టయిన్ అనటానికి సందేహంలేదు. (అయిపోయింది)

'అరిటి'తో నానేస్తం!'



బి. చంద్రయ్య, పెదలంక.

'మన దేశంలోని రాష్ట్రాలపేర్లూ, వాటి రాజధానుల పేర్లూ, ప్రధాన మంత్రుల పేర్లూ తెలియ చేస్తారా?'

నువుకోరిన వివరాలు ఈ దిగువ పొందు పరచబడ్డాయి.

రాష్ట్రం	రాజధాని	ప్రధాన మంత్రి
అస్సాం	షిల్లాంగ్	విష్ణురాం మేధీ
పశ్చిమ బెంగాల్	కలకత్తా	బి. సి. రాయ్
బీహార్	పాట్నా	శ్రీకృష్ణసిన్హా
ఒరిస్సా	భువనేశ్వర్	నవకృష్ణచౌదరీ
ఆంధ్ర	కర్నూలు	బి. గోపాలరెడ్డి
మద్రాసు	మద్రాసు	కామరాజనాడార్
మధ్యప్రదేశ్	నాగపూర్	రవిశంకరశుక్లా
బొంబాయి	బొంబాయి	మొరార్జీ దేశాయి
ఉత్తర ప్రదేశ్	లక్నో	సంపూర్ణానంద్
పంజాబ్	చండిగర్	బైరాన్
హైద్రాబాద్	హైద్రాబాద్	బి. రామకృష్ణారావు
కాశ్మీర్	శ్రీనగర్	గులాం బక్షీ
మైసూరు	బెంగుళూర్	హనుమంతయ్య
రాజస్థాన్	జయపూర్	మోహన్‌లాల్ సుఖాడియా
పెప్సూ	పాటియాలా	రఘుబీరసింగ్
మధ్యభారత్	ఇండోర్	మిశ్రీలాల్ గంగావాల్
సౌరాష్ట్ర	రాజకోట	రసిక్‌లాల్
తిరువాన్కూర్‌కొచ్చిన్	త్రివేంద్రం	గోవిందమీనన్

[ఈ దిగువ రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ పరిపాలనకు లోబడి ఉంటాయి.]

రాష్ట్రం	రాజధాని
అజ్మీర్	అజ్మీర్
అండమాన్ నికోబార్	పోర్ట్ బ్లెయర్
భోపాల్	భోపాల్
కూర్గ్	మడ్కేరా
హిమాచల ప్రదేశ్	సిమ్లా
కచ్చి	భూజ్
మణిపూర్	ఇంఫాల్
త్రిపుర	త్రిపుర
వింధ్యప్రదేశ్	రేవా
ఢిల్లీ	ఢిల్లీ
బిలాసపూర్	బిలాసపూర్

తునివాడ భూపతి, కోమట్లపేట.

మీ పెద్ద వుత్తరం చేరింది. చెడు అలవాట్లలో మునిగిన యువకుల్ని బెదిరించీ, ఇతర్లతో వారినిగురించి చెప్పే ప్రయోజనంలేదు. ఆ యువకులకు పరిచయం ఉన్న మిత్రులు వాళ్ళని మంచి అలవాట్లలోకి మార్చడానికి ప్రయత్నించడం మంచిది. అది చాల ముఖ్యం. లేదా, వారిచెడు అలవాట్లకు ఆస్కారం ఇచ్చే పరిస్థితులులేకుండా చేయాలి. ఇక ఆఖరికి అప్పటికీ మారకపోతే ఆ యువకులతో తతిమ్మా వారందరూ సహకరించకుండా, మాట్లాడకుండా ఉండాలి. పలకరించేవారు లేక, పొంటికిగా ఉండవలసి వచ్చేసరికి వాళ్ళకే తమ చెడుతనం తెలిసి వొస్తుంది. అప్పుడేవాళ్ళు మంచి తోవకి మరలుతారు.

ఇక రెండో విషయం: బాలబాలికలు ఆడుకొనే ఆటస్థలాన్ని ఇతర్లు ఆక్రమించుకొనుచుంటే ఆ విషయంలో బాలసంఘం తీవ్రకృషిచేసి తీరవలసిందే. గ్రామ పంచాయితీ బోర్డుకి, తాలూకా అధికార్లకి ఒక మహజరు వ్రాసి, ఊళ్ళో ప్రతి ఇంటింటికీ వెళ్ళి సంతకాలు పెట్టించి, వాటిని పంపించండి. గ్రామపెద్దలందరిలోను ఆ ఆటస్థలంగురించి చర్చించి వారి సహకారాన్ని పొందండి. ఆ స్థలం పంచాయితీబోర్డువారి యాజమాన్యాన ఉన్నట్లయితే బోర్డు సభ్యులందరినీ కలుసుకొని చెప్పండి. స్థలం ఆక్రమించుకొనేది ఒక్క వ్యక్తి మాత్రమే. కాని, అది బాలబాలికలకు దక్కాలని గ్రామమంతా చెబుతుంది. అప్పుడు విజయం బాలలదే అవుతుంది.

మొట్లో మీ కృషిని హేళన చేసిన పెద్దలు ఇప్పుడు సెచ్చుకొంటున్నారంటే మీ కృషి ఎంత గట్టిదో తెలుస్తోంది. చాలసంతోషం. తెల్లని బట్ట మట్టూ ఎర్రటేపు కుట్టించి, మీ సంఘం పేరు రాసి దాన్ని జెండాగా ఉపయోగించడం బాగానేవుంది. ఐతే, అదే బాల సంఘం జెండా అని నిర్ణయించడం నా వంతుకాదు. మన బాలల సమావేశంలో జెండావిషయం చర్చించి తేల్చాలి. ఎలాంటి జెండా ఉండాలనే విషయంలో నాకూ కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు మీ అందరికీ తెలియచేయగలను.

మీ అభివందనలు సంతోషంతో అందుకొన్నాను. మీ బాలసంఘం దినదినాభివృద్ధి చెందుగాత!

ప్యాట మాణయ్య, జోగిపేట

ఉత్తరాలన్నీ అందుతున్నాయి. ప్రతివారికీ సరాసరి జాబులు రాయడం కష్టంకదూ! 'గేయకథానిక' చదివాను. ఇంకా కొన్ని రాసి పంపిం. అచ్చుపడడంతో సంబంధంలేకుండా మన బాల రచయితలు ప్రతిరోజూ విడవకుండా రాస్తూ, రచనను సాధన చెయ్యాలి. ఎంత పాతకథ అయినా, చిన్నదే అయినా మనంచెప్పేపద్ధతిలో కొత్తదనం ఉండాలి. చదివే వాళ్ళకి ఆసక్తి, ఆనందం కలగాలి.